Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర

# ఆంధ్రపత్రిక

315850

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 23-11-1943 No. 196

# లెబనాన్ సందిగ్ధస్థితి

## 'పూర్వపుమంత్రులే పునః అధికారంలోకి రావాలి'

### భీకటులో ప్రజాసంరంభము

బీరుట్, నవంబరు 22:—

నేడు తమ నాయకుల విడుదలకు ఆనందసూచకంగా ప్రజలు తండోపతండములుగా నాయకుల విడుదలకు ఆనందసూచకంగా లెబనాన్ జాతీయ పతాకమును అన్ని కచ్చేరీ భవనములమీద, ప్రజా సంస్థలభవనములపైని ఎగుర వేసినారు. ప్రజలు తండోపతండములుగా వచ్చి పతాకోత్సవసమయములందు కేకలు మిన్నుముట్ట జయజయ ధ్వానములు చేసినారు.

విడుదలైన నాయకులు ఈ వేళ మధ్యాహ్నంవరకు నగరంలో ప్రజలకు కనుపించలేదు. అందుచేత మరింత కలవరం కలిగింది. ప్రజాప్రదర్శనములు ఇందువల్ల మరింత తీవ్రమైనవి.

జెయిలులోనుండి విడుదలై వచ్చిన అధ్యక్షుని మంత్రి నుండలిని 80,000 మంది జనం పరమానంద భరితులై సన్మానించారు. లెబనాన్ స్వాతంత్ర్యసిద్ధికి ఎట్టి ఆటంకము కలుగనేరదని లెబనాన్ ప్రజలకు భౌర్ అభయమిచ్చాడు. శాంతంగా వుండమని ఆయన వారిని ప్రబోధించాడు.

నాయకులను విడుదల చేయవలెనని బ్రిటిష్‌మంత్రి కేసీతో చర్చించినమీదట జనరల్ కాట్రూ నిర్ణయించు కున్నాడని ఒకమాట, కాదు. అంతకుమునుపే, గెల్లెటు తొందరపాటువలన చిక్కు కలిగినదని గ్రహించి కాట్రూ నాయకులను విడిపించడమే ఉత్తమమని నిశ్చయించు కున్నాడని మరొకవార్త. వినవచ్చినవి. ఇందులో ఏది నిజమో, ఏదికాదో తనకైతే తెలియదని రాయిటర్ విలేఖరి ప్రకటన.

### కర్ఫ్యూ సడలింపు

నగరంలో కర్ఫ్యూ ఉత్తరువు సడలించినీ, రాత్రి ఎనిమిదిగంటలనుండి కాక అర్ధరాత్రినుండి అమలు జరుపుతున్నామనీ బీరుట్ రేడియోలో ప్రకటించారు

బంధవిముక్తుడైన సభాపతి భౌరిని అభినందిస్తూ ఈజిప్టురాజు ఫరూక్ ఒక సందేశం పంపినాడు.

హెల్లేలు స్థానే ఫ్రెంచి రాజ్యప్రతినిధిగా చాటేనో నియామకమైనాడని బీరుట్ రేడియోలో ప్రకటించారు.

### పూర్వపుమంత్రులే ఉంటారా?

కెయిరో, నవంబరు 22:—

లెబనాన్ పరిస్థితిని చక్కబరచడానికి ఫ్రెంచి పెత్తందారులు తీసుకున్న ప్రథమ చర్య లెబనాన్ వాసులను గానీ, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని గానీ సంతృప్తిపరచదని ఇక్కడి బ్రిటిషు వియజ్ఞులభావన. ఇప్పటికి లెబనాన్‌స్థితి విషమంగానే వున్నదని వారి అభిప్రాయం. ప్రజాప్రదర్శనములను పరిమితం చెయడానికి, ప్రజలను శాంతింపజేయడానికి బ్రిటిషువారు శాయశక్తుల కృషి చేస్తున్నారని రాయిటర్ విలేఖరి సందేశం.

లెబనాన్‌లో ప్రతిష్టంభనకు పూర్వపు మంత్రిమండలే తిరిగి అధికారంలోకి వచ్చేమార్గమేమిటి?పార్లమెంటు పునఃప్రారంభమూ లేమిటి?అని 'ఈజిప్టుపత్రిక' ప్రశ్నిస్తున్నది ఫ్రెంచివారు తమ ధర్మకర్తృత్వ శాసనం సంగతి చర్చకు తేవడం బాగులేదని ఆ పత్రిక అభిప్రాయం. "ఎందుకీ అనవసర ప్రసంగం? లెబనాన్ సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని గుర్తించి, తదనుగుణంగా ఫ్రెంచి వారి హక్కు భుక్తముల సంరక్షణకు ప్రయత్నించడం మేలు" అని "ఈజిప్టు పత్రిక" హితబోధ చేసింది.

### "లెబనాన్ ఒంటరిది గాదు"

కెయిరో, నవంబరు 22:—

ఈజిప్టు, అరబ్బీ ప్రపంచం సమస్తం లెబనాన్ స్వాతంత్ర్య సమరాన్ని సానుభూతితో పరికిస్తున్నదనీ తాను ఒంటరిదానిని లెబనాన్ భావించ నక్కరలేదనీ అంటూ ఈజిప్టుప్రధాని నహాస్‌పాషా విడుదలైన లెబనాన్ ప్రజా నాయకులకు అభినందనసందేశం పంపించాడు.

### సందిగ్ధస్థితి

లండను, నవంబరు 22:—

మునుపటి మంత్రిమండలిని మరల అధికారంలో ప్రతిష్ఠాపనచేస్తే తప్ప లెబనాన్ ప్రతిష్టంభన తొలగిపోయేమార్గం కానరాదని రాయిటర్ విదేశ రాజకీయవ్యవహార విలేఖరి ఊహ.

ప్రస్తుతపరిస్థితిలో లెబనాన్ అధ్యక్షునికి ఏర్పడగల సంశయావస్థను అతడు ఇలా వర్ణిస్తున్నాడు. జనరల్ కాట్రూ ఇష్టానుసారం ప్రవర్తించి పూర్వపుబృందాన్ని కాక కొత్తవారిని మంత్రులుగా భౌరి నియోగించెనా, పార్లమెంటుతో ఆయనకు వివాదం తప్పదు. ప్రజాభీష్టప్రకారం మునుపటి వారినే మంత్రిమండలిగా స్వీకరించెను. జనరల్ కాట్రూతో పోట్లాట ఖాయం.

రాయిటర్ విలేఖరిదృష్టిలో లెబనాన్ ప్రస్తుతపరిస్థితి అంతా పెద్దగొడవ క్రిందకు వచ్చేసింది. అధ్యక్షుని బంధవిముక్తునిచేసి అధికారస్వీకారం చేయించారు. మంత్రులను చెఱవిడిపించారు గాని వారిని తిరిగి మంత్రులుగా నియోగించగల అధికారం అధ్యక్షునికి లేకుండా చేశారు. లెబనాన్ నేటికీ ప్రభుత్వం లేకుండా వున్నది. పార్లమెంటుస్థాన మేమిటో నిర్ణయం కాలేదు.

### సమస్యా పరిష్కారానికి రాజమార్గం

పూర్వపు మంత్రిమండలినే పునఃప్రతిష్ఠాపన చేయించడమే లెబనాన్ సమస్యా పరిష్కారానికి రాజమార్గమని లండన్ 'ఈవినింగ్ స్టాండర్డ్'లో నేడు వ్యాఖ్యానించారు.

## ప్రపంచ వ్యవస్థలో జర్మనీ స్థానం

### వివరింపబడవలెనని అమెరికాపత్రిక సూచన

న్యూయార్కు, నవంబరు 22:—

స్టాలిన్, చర్చిల్, రూజ్‌వెల్టుల సమావేశాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ 'న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్'లో జర్మనీపట్ల మిత్రమండలి అవలంబించదగిన వైఖరిపై ఇలా వ్రాసింది.

"ఇర్మి బంధంగా శత్రువు లొంగిపోవడం అంటే ఏమిటో స్పష్టంగా తెలియడం అవసరం. అట్టి విశదీకరణం జరిగినపక్షంలో విశేషించి సత్ఫలితములు రాగలవు. లోకక్షేమం పరస్పరం అంతర్జాతీయ సహకారం వాంఛించే ప్రాపంచికవ్యవస్థలో జర్మనీకి సముచితమైనస్థానాన్ని మిత్రమండలి వాగ్దానం చేయవచ్చును.

## పెటైన్ ఆరోగ్యంగూర్చి వదంతులు

### నిరాధారమని విషీవార్త

లండను, నవంబరు 22:—

మార్షలు పెటైన్ అనారోగ్యంగా నున్నారనే వదంతులు, వారికిని ఎం. లవాలు గారికిని విభేదాలు కలిగెననే వార్తలు నిరాధారమని విషీనుండి సమాచారం తెలుస్తున్నట్లు టక్కి వార్తా సంఘంయొక్క విషీవిలేఖరి యీరాత్రి జెలిపెను. పెటైన్‌గారు మంచి ఆరోగ్యంతో నున్నారనిన్నీ, వారు బహిరంగ ఆహ్వానాలు మానుకొని యున్నప్పటికి అంతరంగముగా విశిటర్లను మాత్రం చూస్తున్నారనీ కూడా యీ విలేఖరి చెప్పెను. మార్షలు పెటైన్‌గారు రేడియోలో ప్రసంగిస్తారని యెంచిన కార్యక్రమం వాయిదా వేయబడెను. కాని పూర్తిగా రద్దు కాలేదు.

### సందిగ్ధస్థితి

లండను, నవంబరు 22:—

మునుపటి మంత్రిమండలిని మరల అధికారంలో ప్రతిష్ఠాపనచేస్తే తప్ప లెబనాన్ ప్రతిష్టంభన తొలగిపోయేమార్గం కానరాదని రాయిటర్ విదేశ రాజకీయవ్యవహార విలేఖరి ఊహ.

ప్రస్తుతపరిస్థితిలో లెబనాన్ అధ్యక్షునికి ఏర్పడగల సంశయావస్థను అతడు ఇలా వర్ణిస్తున్నాడు. జనరల్ కాట్రూ ఇష్టానుసారం ప్రవర్తించి పూర్వపుబృందాన్ని కాక కొత్తవారిని మంత్రులుగా భౌరి నియోగించెనా, పార్లమెంటుతో ఆయనకు వివాదం తప్పదు. ప్రజాభీష్టప్రకారం మునుపటి వారినే మంత్రిమండలిగా స్వీకరించెను. జనరల్ కాట్రూతో పోట్లాట ఖాయం.

రాయిటర్ విలేఖరిదృష్టిలో లెబనాన్ ప్రస్తుతపరిస్థితి అంతా పెద్దగొడవ క్రిందకు వచ్చేసింది. అధ్యక్షుని బంధవిముక్తునిచేసి అధికారస్వీకారం చేయించారు. మంత్రులను చెఱవిడిపించారు గాని వారిని తిరిగి మంత్రులుగా నియోగించగల అధికారం అధ్యక్షునికి లేకుండా చేశారు. లెబనాన్ నేటికీ ప్రభుత్వం లేకుండా వున్నది. పార్లమెంటుస్థాన మేమిటో నిర్ణయం కాలేదు.

### సమస్యా పరిష్కారానికి రాజమార్గం

పూర్వపు మంత్రిమండలినే పునఃప్రతిష్ఠాపన చేయించడమే లెబనాన్ సమస్యా పరిష్కారానికి రాజమార్గమని లండన్ 'ఈవినింగ్ స్టాండర్డ్'లో నేడు వ్యాఖ్యానించారు.

నాకో రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

(రైల్వేలకు, యితర పరిశ్రామిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)

రేడియేటర్ హోసులు-అన్ని సైజులు-హారన్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలెక్ట్రిషియనుల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, యెనీమా, స్టైతస్కోపు ట్యూబింగులు, గ్యారీటైరులు, అన్నిసైజులు, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.




Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras,
& at Bangalore Coimbatore & Hyderabad.

654

స్టార్టు చేయుటకు & లైటుకు

మిలిటరీ సర్వీసులవల్ల సివిలియను సప్లయిలకు అవకాశములేదనియు విచారించుచున్నాము.

# నూరేండ్లుగ ఇంతకరు వెన్నడు చూడలేదు

## గిల్బర్టు దీవులలో తీవ్రపోరాటం

### అబామామాలో కూడా అమెరికనుసేనలు దిగినవి

పెరల్‌హార్బరు, నవంబరు 22:—

పసిఫిక్కు మహాసముద్ర మధ్యప్రాంతంలో ఉన్న గిల్బర్టు దీవులలో చేరిన అబామామా అనే దీవిలోకూడా అమెరికను నౌకాదళసైన్యం దిగిందని అమెరికను నౌకాదళాధిపతియగు అడ్మిరలు నిమిజుగారు ప్రకటించారు.

ఇంతకు పూర్వం అమెరికనుసేన మేకిన్ దీవిలోను, తారావాదీవిలోను దిగింది. తారావాదీవికి 8 మైళ్లు ఆగ్నేయంగా అబామామా దీవి ఉన్నది.

జపానువారి పెద్ద యుద్ధనావలున్నూ విమానవాహక నావలమీద చాలా విమానాలున్నూ వచ్చి మేకిన్ దీవిమీదను, తారావాదీవి మీదను, శుక్రవారం ఉదయం ఫిరంగులను కాల్చెననియు కొత్త జపాను సేనలు అక్కడ శనివారం ఉదయం దిగెననియు తీవ్రపోరాటం జరుగుచున్నదనియు నేడు జపాను ప్రభుత్వము ప్రకటించింది.

మేకిన్ దీవిలో చాలా పెద్దరేవైనబూటారిటారీవద్ద అమెరికనుసేన దిగింది. తారావా దీవిలో బాటిమో అనే చోట అమెరికనులు దిగారు. అక్కడ మంచి విమానాశ్రయం కలదు. తారావా దీవిలోను మేకిను దీవిలోను ఇంకా పోరాటం జరుగుచునే యున్నది.

## బ్రిటిష్‌సైన్యం సాంగ్రో నదితీరం చేరింది

### వాస్టోగిరార్డీ, సానపీట్రో బ్రిటిషువశమైనవి

ఆల్జీర్సు, నవంబరు 22:—

బ్రిటిష్ అష్టమసైన్యం ఇటలీ మధ్యరంగంలో (1) వాస్టోగిలార్డీ అనే పట్టణమును (2) సాన్‌పీట్రో, అనే పట్టణమును ఆక్రమించింది.

వాస్టోగిలార్డీ అనే పట్టణం ఇసెర్నియాకు 12 మైళ్లు ఉత్తరంగాన్ను ఆగ్నేయానకు 7 మైళ్లు నైరృతిగాను ఉంది. సాంగ్రోనదికి దక్షిణంగా 7 మైళ్లలో ఉంది.

సాన్‌పీట్రో అనేది సాంగ్రోనదీ ముఖద్వారమునుండి 2 మైళ్లదూరంలో ఉంది. సాంగ్రోనదిలో కలిసే ఒక ఉపనదిమీద ఉంది. పై రెండుపట్టణాలను బ్రిటిషు సైన్యం ఆక్రమించుటవల్ల సాంగ్రోనదికి రెండు మైళ్లదూరంలో బ్రిటిషు అష్టమసైన్యం చేరినట్లయింది. బ్రిటిషు అష్టమసైన్యం యీరంగంలో 4 మైళ్లు ముందుకునడచింది. రయోనీకోపన్నూ, ఆగ్నేయనున్నూ మధ్యనున్న రస్తాను అష్టమసైన్యం ముందుగా ఆక్రమించుటవల్ల యీరీతిగా ముందుకురాగల్గింది.

కెనడాసేనలు కొన్ని సాంగ్రోనదీతీరము పొడుగునను చాలా చురుకుగా పురోగమించుటకు ప్రయత్నిస్తున్నాయి. కొందరు బ్రిటిషుసైనికులు సాంగ్రోనదిని పరీక్షార్థంగా దాటుతున్నారు. అష్టమసైన్యం యీ విధంగా ముందుకుపోవుటవల్ల 145 చదరపు మైళ్ల ప్రాంతాన్ని ఆక్రమించింది.

### జర్మనులు ఇంకా వెనుకకుపోతున్నారు

ఆల్బెడెనాలోను, కాపెల్ డిసాంగ్రోలోను పెద్దమంటలు కన్పిస్తున్నాయి. దానిని బట్టి ఆ ఊళ్లను జర్మనులు ధ్వంసీచేస్తూ తగులబెట్టి వెనుకకు పోతున్నారని అర్థమగుచున్నది.

ఆల్బెడెనాకు ఆగ్నేయంగా ఉన్న ఎత్తయిన ప్రదేశానికి మిత్రసేనలు చేరినాయి.

## ఫ్రాన్సు: మిత్రరాజ్యాలు డిగాల్ పక్షీయుల కోర్కె

అల్జీర్సు, నవంబరు 22:—

ఫ్రెంచి విమోచన సంఘానుబంధమైన సలహా సంఘసభలో మిత్రరాజ్యాలు మునుపటికన్న ఎక్కువగా ఫ్రెంచి జాతి ప్రాధాన్యాన్ని గుర్తించవలెనని పలువురు ఉపన్యాసకులు నొక్కి చెప్పినారు.

## బెంగాలు క్షామమునకు ప్రభుత్వబాధ్యత

### డాక్టరు ముంజీగారి హృదయ విదారకమైన వర్ణన

కలకత్తా, నవంబరు 22:—

శ్రీ ఎన్. సి. ఛటర్జీగారి అధ్యక్షతన బారక్‌పూర్ సబ్‌డివిజను హిందుమహాసభ సమావేశం నిన్న నైహాటిలో జరిగినది. డా॥ శ్యాంప్రసాద ముఖర్జీ డా॥ మూంజీగారలు సభలో మాట్లాడినారు.

డా॥ మూంజీగారు మిడ్నాపూరులో కొన్నిప్రాంతములను మాత్రమే చూడగలిగి తిమనుచు ఇటులచెప్పిరి:—

అచ్చటి పరిస్థితులు చెప్పవలెనన్న నాసుండె కరగిపోవుచున్నది. దూరభర దృశ్యములను వర్ణించలేను. అస్థిగత ప్రాణులైన అక్షుధార్తుల చూచునరికి విస్తుపోతిని. ప్రాణావసాన స్థితియందున్న వారిని కొందరిని చూడనా యొడలు జలదరించెను. ప్రాణములను వీడుచున్న, ప్రాణములను వీడిన పసిగందులను రొమ్ములకు హత్తుకొని గట్టిగ ఏడ్చుటకైన శక్తిలేని తల్లులను చూడలేకపోతిని. వారికి కంటినిండ కన్నీరొలకుటకు గుడ్డ అయినలేదు. కొన్ని ధర్మసంస్థలవారు కొంత వస్త్రదానం చేయుచున్నారు.

### ప్రభుత్వానిదే బాధ్యత

బెంగాలు కలుపు చేతులారా తెచ్చిపెట్టినది. గత నూరు సంవత్సరములందు ఇంత కలుపును చూడలేదు. ఇందుకు అనేక కారణములున్నవి. ఆహారపదార్థములను అంతులేకుండ భారతదేశములోనూ ఇతర ప్రాంతములనూ ప్రభుత్వమువారు కొనిపేరిరి. హాక్ మంత్రివర్గమునుగాని, నాజీముద్దీన్ మంత్రివర్గమునుగాని నిందించి లాభములేదు. వివిధ శాఖాధిపతులైన ఐరోపీయోద్యోగుల దయాధర్మముల ననుసరించి వారెటుల అంకెల నిచ్చిన వీరటుల ఆడవలెను. అందువలన వీరిని నిందించి ప్రయోజనము లేదు. అందువలన కలుపునకు యావత్తు బాధ్యత ప్రభుత్వము పైననే యున్నది. మంత్రివర్గము గూడా నిష్కళంకముగ తప్పించుకొనలేదు.

## సి. ఎస్. నాయుడు వివాహం

### నాగపూరుకు వలసవెళ్లిన కొఠారి కుటుంబచరిత్ర

కాకినాడ, నవంబరు 20:—

క్రికెటుయోధుడు శాస్త్రుడు సి. ఎస్. నాయుడు గారికిన్ని అస్సాం బెంగాలు రైల్వేలో డి. టి. ఎస్. గా పనిచేయుచున్న మేజరు శిరం లక్ష్మీనరసింగరావుగారి కుమార్తె కుమారి చాయాదేవికిని నిన్నరాత్రి కాకినాడలో కొమ్మిరెడ్డివారిఇంట వివాహం శోభాయమానముగ జరిగెను. పురప్రముఖులు పలువురు విచ్చేసిరి. భారతదేశములో వివిధప్రాంతములనుంచి రాజులు, మహారాజులు, స్నేహితులనుంచి దాదాపు 400 సందేశములు వధూవరులకు వచ్చినవి. లక్ష్మీనరసింగరావుగారు, కొమ్మిరెడ్డి సూర్యనారాయణ మూర్తిగారి మేనల్లుడు.

క్రైస్తవ సి. యస్. నాయుడుగారు బరోడా సంస్థానంలో పనిచేయుచున్నారు. వీరి జ్యేష్ఠసోదరులు ప్రపంచ విఖ్యాతి జెందిన క్రికెటు యోధుడు. లెఫ్టినెంటు కర్నల్ సి. కె. నాయుడుగారు (ఇండోర్) వీరి తాతగారు రాయిబహదూరు కొఠారి నారాయణస్వామినాయుడుగారు సుమారు 80 ఏండ్ల క్రితం మచిలీపట్నంనుంచి మహారాష్ట్రదేశమునకు వలసపోయి అక్కడనే న్యాయవాది పరీక్షయందుత్తీర్ణులై నాగపూరులో వృత్తిలో ఖ్యాతిగడించిరి. నాగపూర్‌లో మొదటజరిగిన కాంగ్రెసుమహాజనసభకు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా నుండి జాతీయభావముల వెల్లడిజేసిన ప్రఖ్యాత పురుషులు. ఆంధ్రులకు నాగపూరులో మాధ్యమిక పాఠశాలను స్థాపించినది నారాయణస్వామినాయుడుగారే. ఇప్పటివరకదే జయప్రదముగ నడ్పుచున్నది. వీరి సోదరులు సి. వి. నాయుడుగారు కూడ నాగపురమున ప్రసిద్ధి కెక్కిరి. సి. కె. నాయుడుగారి తండ్రి సూర్యప్రకాశరావునాయుడుగారు, బాల్టా, నాగపూర్‌లో ఆంధ్రుల కాదర్శప్రాయులైరి. వీరి కుటుంబము సంఘసేవలో పన్నెకెక్కెను. వీరూ, వలసపోయిన ఆంధ్రులయ్యును తెలుగు భాష విడవనాడలేదనియు, మన దేశ ఆచారములు యిప్పటికి అవలంబించుచున్నారనియు వీరి నొకసారి మాదిన స్పష్టమగును. (స్వ. వి.)

### ముసోలినీ ఆత్మహత్య?

స్వీడనుపత్రికావిలేఖరివ్రాత

స్టాకోం, నవంబరు 23:—

ముసోలినీ ఆత్మహత్య చేసుకున్నాడనె వదంతి తనచెవిని పడినట్లు స్వీడెన్ పత్రికయొక్క జూరిక్ విలేఖరి వ్రాశాడు.

### పార్దీవాలా నిర్బంధం

#### బొంబాయిసభలో తెలిసినవృత్తాంతం

తనను లాహోరుకోటలోని బందీఖానాలోకి తీసుకవెళ్లారనీ, అక్కడ రెండుగంటల సేపు తనవృత్తి రాజకీయములకు సంబంధించిన ప్రశ్నలను అనేకం అడిగినారనీ, అటుతర్వాత ఒకగదిలోకి తీసుకపోయి మనుష్యప్రపంచంతో సంబంధం లేనిరీతిని కేటాయింపుచేసి అందులో పడవేశారనీ, జయప్రకాశనారాయణగారి పక్షాన లాహోర్ కోర్టులో హాజరైన బొంబాయి న్యాయవాది హెచ్. ఆర్. పార్దీవాలాగారు తన్ను లాహోరుపోలీసులు అరెస్టుచేసిన సందర్భంలో జరిగిన ఉదంతాన్ని వర్ణిస్తూ బొంబాయి న్యాయవాదులసభలో చెప్పారని బాంబే క్రానికల్ వార్త.

### హైదరాబాదులో వుత్సవములసభల నిషేధము

హైదరాబాదు, నవంబరు 21:—

నగరపు పోలీసు కమీషనరు, జిల్లా కలెక్టరులు అనుమతించినగాని నగరమునందును ఆత్రాపుబల్దా బాగాడుజిల్లాలలో ఎట్టి సభలుగాని, వుత్సవములుగాని ఏర్పాటు చేయరాదనియు, వాటిలో నెవ్వరు పాల్గొనరాదనియు యీనెల 20వ తేదీనుండి ఈవుత్తరువు అమలులోనికి వచ్చినదనియు నిజాం ప్రభుత్వ మంత్రి వర్గాధ్యక్షులైన శ్రీ చత్తారీ నవాబుగారు హైదరాబాదుడిఫెన్సురూల్సు క్రింద వుత్తరువుల నొసంగిరి. ఇది రద్దు అగువరకు అమలులో నుండును.

## గంజాంజిల్లాలో కరువు

### పర్లాకిమిడి మహారాజా ప్రకటన

కటకం, నవంబరు 21:—

'ఒరిస్సాలో కొన్ని ప్రాంతముల తీవ్రమైన దుస్థితిలేదని నేనెన్నడు అనలేదు. ప్రమాద పరిస్థితి దాటిపోయినదనీ, త్వరలోనే సర్వత్రా దుస్థితి తొలగగలదని తలచుచున్నాను.' అని ఒరిస్సాప్రధాని పర్లాకిమిడి మహారాజాగారు గంజాం, బాలసోర్ జిల్లాలలో పర్యటించిన తరువాత ప్రకటన చేశారు.

### అలూరు ప్రాంతస్థితి

బయటనుంచి వచ్చి చూచేవారు నిష్పక్షపాతముగ పరిస్థితులను గమనించవలెను. గాని వారు చాలా స్వల్పకాలమిచ్చటనుండి కలుపును అతిశయముగ చిత్రించుచున్నారు. గంజాం కోస్తా ప్రాంతమున ముఖ్యముగ అలూరు ప్రాంతమున పానలు లేక బీదలు నానా అవస్థలు పడుచున్నారు. బెస్తవాళ్లు బాగా దెబ్బతిన్నారు.

## కాంగ్రెసు నాయకుల విడుదల అవసరం

### షేక్ అబ్దుల్ మజీద్ ప్రకటన

కరాచి, నవంబరు 22:—

ఆహారసమస్యా పరిష్కార విషయమై ప్రజాసహకారాన్ని సంపూర్ణంగా పొందుటకు కాంగ్రెసు నాయకులను విడుదలచేయుటవసరమనియు, ఆ నాయకులును, ముస్లిం లీగు మున్నగు యితర పార్టీలవారును కలసి ఆలోచించి రాష్ట్రాలలోను, కేంద్రమునను ప్రజాహిత ప్రభుత్వం నెలకొల్పుటకు అవకాశ మివ్వాలనియు షేక్ అబ్దుల్ మజీద్ ఎం. ఎల్. ఏ. గారు అభిప్రాయం తెలుపుతున్నారు.

# రాష్ట్రసమస్య ఆగపనిలేదు

## ప్రతికూల ప్రచారాన్ని సరకుచేయరాదు

### గుంటూరులో నాయకుల గంభీరోపన్యాసాలు

గుంటూరు, నవంబరు 21:—

నిన్న సాయంత్రము ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆవరణములో 'ఆంధ్రరాష్ట్రము గురించి' ఆంధ్రవారోత్సవ సందర్భమున జరిగిన గొప్పసభలో శ్రీయుత లక్కరాజు సుబ్బరావు, (ఆంధ్రవిశ్వవిద్యాలయపు ఉపాధ్యక్షుడు) అధ్యక్షతను శ్రీయుత గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారు గంభీరోపన్యాసము చేసారు.

అధ్యక్షులు సభను ప్రారంభిస్తూ ఆంధ్రరాష్ట్రము ఆర్థికసౌభాగ్యమును కలిగియున్నదనియు, గట్టిగ సంకల్పించిన రెండు తుంగభద్రాప్రాజెక్టులు తయారు చేయవచ్చునని యు, రాయలసీమ ఆంధ్రరాష్ట్రములో చేరిననే అది ఆర్థికంగా బాగుపడ వీలున్నదని చెప్పిరి. ఆంధ్రరాష్ట్రముకొరకు జరిగిన ప్రయత్నములను వివరించి యింతవరకు ఆంధ్రులకు రాష్ట్రము లభించకుండుట మిక్కిలి శోచనీయమని నుడివిరి. కాంగ్రెసుమంత్రివర్గము పరిపాలనచేసిన కాలములో వారు ఆంధ్రరాష్ట్రమున కెక్కువ కృషి చేయలేదనియు, ఆంధ్రరాష్ట్రి తీర్మానము యితరరాష్ట్రముల తీర్మానములో కలసియుండుటవల్ల ఫలితము కలుగలేదరిని. ఇంకమరల మంత్రివర్గ మేర్పడినప్పుడు తప్పక ఆంధ్రరాష్ట్రసమస్య తీవ్రరూపము దాల్చునని నుడివిరి.

ఆంధ్రరాష్ట్రమునకు వ్యతిరేక ప్రచారము సలుపు శ్రీయుత సర్ టి. విజయరాఘవాచారివంటి వ్యక్తులున్నారని చెప్పి వీరు కో ఆపరేటివు కమిటి అధ్యక్షులుగా నుండి రాయలసీమలో ప్రచారము చేయుచు, రాష్ట్రము విషయమై చేసిన వ్యతిరేక ప్రచారమును వివరించి ఉదాహరణములను వారి ఉపన్యాసముల నుండి చదివి వినిపించిరి.

### శ్రీహరి సర్వోత్తమ రావుగారు

పిమ్మట శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారు మాట్లాడుచు శ్రీయుత సర్ టి. విజయరాఘవాచారి వంటివారు ఎక్కడనైనయున్నారనియు, ప్రతి మంచి సమస్యకు కూడా ప్రతిపక్షం లుండుట సహజమనియు, స్వరాజ్యసంపాదన కావలెనన్న సద్దనువారు కూడా కొందరు ఈ దేశములలో లేకుండ పోలేదనియు అటువంటివారిని తిరస్కార భావముతో చూచి, వదలి వేయుట మేలనియు నుడివిరి. రాయలసీమ సర్కారుల నాయకులలోనే భేదము లున్నవనియు, ప్రజలలో యేవిధమైన ద్వేషములేదని చెప్పారు. ఈ వ్యతిరేక ప్రచారముచేయు నాయకులు అనేకులు కాంగ్రెసు ఎన్నికలలో అపజయం గాంచిన అభ్యర్థులనిరి.

### స్వాతంత్ర్యం వచ్చువరకు వేచియుండనక్కరలేదు

ఆంధ్రరాష్ట్రోద్యమం 1918 లోనే ప్రారంభమయ్యెను. తరువాత గాంధి నాయకత్వము క్రింద 1920 తో ప్రారంభమయిన కాంగ్రెసు ఉద్యమంలో మన ఆంధ్రరాష్ట్రసమస్య చేనుకంజ వేసినది. భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యము వచ్చువరకు, రాష్ట్రసమస్య వేచియుండనక్కరలేదనియు, ఆంధ్రరాష్ట్రము శీఘ్రముగవచ్చిన తప్పక స్వరాజ్య సంపాదనకు ఎక్కువ కృషిచేయు మార్గముండునని నుడివిరి.

ఈసారి మంత్రివర్గ మేర్పడినప్పుడు ఆంధ్రరాష్ట్రసమస్య తీవ్రరూపముదాల్చునని నుడివిరి. కాని అంతవరకేమిచేయవలెనన్న ఆంధ్రులు అందులో ముఖ్యముగా విద్యార్థులు ప్రజలకు విద్యగరిపి వారిని చదివిన వారి ఓటర్లసంఖ్యలో చేర్చవలెనిరి. ప్రతి వారు ఆంధ్రమహాసభలో సభ్యుడుగా చేరవలెను. ఆంధ్రదేశములోనున్న ప్రభుత్వసంస్థలుకాని, యితరసంస్థలు కాని తెలుగుభాషలోనే తమ వ్యవహారములను నడుపవలెను. ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు తెలుగులోనే అన్ని విషయములు బోధించవలెను.

### సర్ విజయా అధ్యక్షత

శ్రీయుత సర్ విజయాగారి అధ్యక్షతవల్ల చాల సంగతులు చక్కబడ్డవనియు, తప్పక రాయలసీమ ప్రజలలో సర్వతోముఖముల యేకీభవించెదరని నుడివిరి. ఆంధ్రరాష్ట్రము సర్ విజయగారి అధ్యక్షతక్రిందనే శీఘ్రముగా ఆంధ్రులకు లభించగలదని నుడివిరి. (హర్ష ధ్వనులు)

ఉపన్యాసానంతరము విద్యార్థి కార్యదర్శి ఆంధ్రక్రైస్తవ కళాశాల, హిందూ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాలల తరుపున, శీఘ్రముగా ఆంధ్రరాష్ట్రి మేర్పరచవలెనని మద్రాసు ప్రభుత్వమువారిని కోరు తీర్మానమును ప్రతిపాదించిరి. యేకగ్రీవముగా హర్షధ్వనులమధ్య తీర్మానము ఆమోదింపబడెను.

## రాజకీయఖైదీల విడుదల చేయవలెను

### బెజవాడ ట్రేడుయూనియను కాంగ్రెసు

బెజవాడ, నవంబరు 22:—

దేశరక్షణ కార్యములకును, ఆహార సమస్య పరిష్కార కార్యములోను తోడ్పడేందుకు వీలగునట్లు ఫాసిస్టు ప్రతికూలురగు భారత రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని బెజవాడ ట్రేడు యూనియను సమావేశంలో నిన్న తీర్మానం గావింపబడెను. ఫాసిస్టు శత్రువులను శౌర్యసాహసాలతో ప్రతిఘటిస్తున్న సోవియటు సేనల పరాక్రమమును ప్రశంసిస్తూ ఒక తీర్మానం, పనివారికి సంబంధించిన హెచ్చుధరల అలవెన్సు మున్నగు విషయాల గూర్చియు తీర్మానాలు గావించిరి.

### మధ్యరాష్ట్రపు రాజకీయ ఖైదీలు

మదరాసు రాష్ట్రమునందున్న మధ్యరాష్ట్రముల రాజకీయఖైదీలను వారి స్వరాష్ట్రమునకు తీసుకపోవుటకు ఆ రాష్ట్రి ప్రభుత్వంవారు తగుఏర్పాటులు చేయుచున్నారని రూఢిగ తెలియుచున్నది.



## అమ్మకము

ఆదోని, ప్రొద్దుటూరులలో లోగడ మద్రాసు యునైటెడ్ బిల్డింగ్ అస్థులని గుర్తింపబడుచున్న, బిలువగల జిన్నింగు ఫ్యాక్టరీలు, యంత్రములు, గోదాములు, భవనములు అమ్మకానికి గలవు. పెట్టుబడిపెట్టగల్గిలిపించుచారికి మంచి అవకాశము. కొనదల్చినవారిపద్దనుంచి ఆస్థుల జోర్డు బడుచున్న వి. బ్రోకర్లు ప్రాసుకొనవక్కరలేదు. మిగతా వివరాలకు యీ అడ్రసుకు వ్రాసి తెలిసికొనవచ్చును M/s. Indra Singh & Sons Ltd., Combata Bldg, 42, Queen's Road, Fort, Bombay.

## నోటీసులు

బాపట్ల సబుకోర్టులో
O. S. 84/1930 E. P. 111/1942

వాది: —యిందూరి పట్టాభిరామిరెడ్డి.
ప్రతివాదులు:—నరహరి వెంకటనరసు వగైరా. 4 నేరవారి రాఘవయ్య, 5 యీ వెంకటేశ్వర్లు, 6 యీ లక్ష్మీనరసు, 7 యీ శేషాద్రి గారిపై 7 మఱియర్ల యినంగున గార్డియన్ 4 వ ప్రతివాదిగా గార్లకు తెలియచేయునదేమనగా.

ఈ నెంబరు డిక్రీబట్టి వాదిజరిగించుచున్న వారంటు అమలులో మీకు సేలు నోటీసునిమిత్తం వాయిదా ది 24-11-43 తేది అయియున్నది. కావ వాయిదారోజున మీరు కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనియెడల విచారణలు మీకు లేకుండనే యిందుమూలముగా తెలియచాయడమైనది.

యం. కాళిదాసు,
వాది వకీలు.

## కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O. S. 362/1943

వాదులు:—ముల్లా కాశీంసాబు వగైరా.
ప్రతివాదులు:-1 పారంముద్దులక్ష్మిరెడ్డివగైరా.

కర్నూలు డి॥ నందికొట్కూరు తాలూకా 10 నెంబరు బొల్లవరంగ్రామంలోని వ సీదుతరఫున పై చెప్పిన వాదులు సదరు మసీదుయొక్క ముజావరుగాను సదరు మసీదులో యిమామ్ అరెస్టుగల మహమ్మదీయుల తరఫున శేషజెంటెల్మెన్‌గాను సదరు మసీదుకు సంబంధించిన జమీందారు బొల్లవరంగ్రామంలోని యినాం కమీ॥ 293 పెక్కి యం. 7-85 కెం॥ శిస్తు రు. 8-0-0 తాతిమానిచేసు అనుభవమిస్తూ పట్టుకొనుటకై వారులు దావా దాఖలు చేసివుంటున్నారు. కనుక సదరు మసీదులో యిమామ్ అరెస్టుగలవారున్న పైచెప్పిన దావాలో యితర మహమ్మదీయులున్న పార్టీలుగా చేరవలెనని యిష్టము వున్నవారు 26-11-1943 తేదీన కర్నూలు డి॥ ము॥ కోర్టులో హాజరై మనవి చేసుకోవలసినదిగా యిందుమూలన్ సర్వులకు తెలియపర్చడమయినది.

ఎస్. చిన్నస్వామి అయ్యర్,
క్లిడరు, కర్నూలు.

## పొగాకు (ఎక్సయిజ్ డ్యూటీ) ఆక్టు

పొగాకు లైసెన్సుదారులకు,

టి. ఎల్. 1, టి. ఎల్. 2, టి. ఎల్. 3, టి. ఎల్. 4, టి. ఎల్. 5 ఫారములలో నున్న ప్రస్తుతపు లైసెన్సులగడువు 1943 సం॥ డిసెంబరు 31 వ తేదీతో ముగిసిపోవునని యిందుమూలమున జ్ఞాపకము చేయడమైనది. సదరు లైసెన్సుదారులు టి. ఎ. 1, టి. ఎ. 2, టి. ఎ. 3, టి. ఎ. 4, టి. ఎ. 5 ఫారములలో తాము యే రెండు ఆస్థిపరులయొక్క జారీదీక్షలలో చేరుదురో వారిపద్ద 1943 సం॥ డిసెంబరు నెల ఆరంభములో తమ లైసెన్సును రెన్యూ చేసుకొనవలెను. దరఖాస్తుపై, సరియైన విలువగల పొగాకు ఎక్సయిజ్ రెవిన్యూ స్టాంపును అంటించి, దాఖలు చేసుకొనవలెను. 1943 సం॥ డిసెంబరు మాసాంతము లోపల తమ లైసెన్సును రెన్యూ చేయించుకొనని పక్షమున, పొరయు పోకవ్యాపారస్థులకు, మాన్యుఫాక్చరర్లకు జ్ఞాపకపర్చ మనడమైనది. ఈ సంవత్సరములో తమకు చేరినపదును చేయని పొగాకు లెక్కలను చూపుచూ, టి. ఇ. బి. 2 ఫారములో అప్పటివరకు పద్దులను సక్రమంగా వ్రాసి, సరిగా కూడి, మొత్తమును వేసి, సదరు లెక్క సరియైనదనియు, తప్పులు లేవనియు నిర్ధారణగా, ఒక డిక్లరేషన్ వ్రాసి, తమ దరఖాస్తుతోపాటు దాఖలు చేసుకొనవలెను. ఇతర వివరములు, దరఖాస్తుఫారములు స్థానిక ఆఫీసరునుండి గాని సర్కిలు ఆఫీసులనుండి గాని పొందవచ్చును.

ఎ. ఇ. రైట్,
సెంట్రల్ యెక్సైజ్ అండ్ సాల్టు రెవిన్యూ కలెక్టరు, మద్రాసు.

పాలసుగంధితైలం

సర్వమోహము, మోహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం.
20 తోళ్లు ఎప్పి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసదనాలు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

## గంటలపంచాంగం

స్వభాను సం॥ కార్తీక బ॥ ద్వాదశి 1943 సం॥ నవంబరు 24 బుధవారం
బు॥ ద్వా రా 10-29 చిత్ర తె 7-4 వర్జ్యం ము 2-12 ల 3-58 వు.
బ॥ త్ర యో॥ నవంబరు 25 గురువారం
గు॥ త్ర. రా 10-57 స్వాతి పూర్తి వర్జ్యం ఉ 12-13 ల 2-33 వు.



# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక బ॥ ఏకాదశి మంగళవారము

## ధర్మాదాయ శాసన సవరణ

హిందూమత ధర్మాదాయముల శాసనమును సవరించుటకు ప్రభుత్వమువారి రిపుడు ప్రకటించిన 'బిల్లు' విర్వివాదమైన దని అధికారులు దెలుపుచున్నారు. కాని బిల్లునందలి సూచనల నించుక పరిశీలించిన యెడల నిజముగ నిది అంత అమాయకమైనదిగ గనుపింపదు. ప్రస్తుతమున్న దేవాలయ కమిటీలను రద్దు చేసి దానికి బదులు సరిపాలనాధికారమును చలాయించుటకు అసిస్టెంటు కమిషనర్లను నియమించుటకు బోర్డువారి కీ బిల్లునం దధికారమొసగబడెను. దేవాలయపు కమిటీల పద్ధతి ఇంతవరకును ఏ మాత్రము సంతృప్తికరముగ పనిచేసియుండలేదను విషయము నిజమే. అందుచే వానిని తొలగించుట కెక్కువ ఆక్షేపణ యుండక పోవచ్చును. కాని ఆ కమిటీల పనుల నిర్వహించుటకు, పూర్తిగ బోర్డువారికి తాబేదారులైయుండు అసిస్టెంటు కమిషనరుల నియమించు పెంతవరకు వాంఛనీయమను విషయమును గురించి తీవ్రమగు భేదాభిప్రాయములకు అవకాశము గలదు.

వెయ్యిరూపాయిలకు పై ఆదాయముగల సంస్థలు ఆదాయములో నూటికి 1½ చొప్పున లెక్కల తణిఖీ రుసుము చెల్లింపవలె నని బిల్లునందు కొత్తగ సూచించిరి. ధర్మాదాయ సంస్థలకు నిష్పాక్షిక మగు లెక్కల తణిఖీల నేర్పరుచుట వాంఛనీయమని ఎల్లరు నంగీకరించెదరు. కాని, ప్రభుత్వము వారిందుకు విధింపదలచిన రేటు, వ్యవహారదృష్టితో చూచినచో, చాల అధికమని చెప్పక తప్పదు. ఆవిషయ మెటులున్నను, లెక్కల తణిఖీ వలన ధర్మాదాయ సంస్థలకు కొంత ప్రయోజనము కలుగుచున్నది. కనుక అందుకు కొంత రుసుమును వసూలు చేయుటయందర్థ మున్నది. కాని, దీనికి అదనముగ ప్రతి సంస్థయు తన ఆదాయములో నూటికి 3 చొప్పున ధర్మాదాయముల బోర్డునకు కప్పము చెల్లింపవలెనని కోరుటకు కారణము గనుపింపదు. ప్రస్తుత మమలునందున్న శాసనముక్రింద "మినహాయింపబడని" సంస్థలు మాత్రమే నూటికి రు 3 చొప్పున చెల్లించుచున్నవి. మిగిలినవానినుండి నూటికి రు 1-8-0 లు మాత్రమే వసూలు చేయుచున్నారు. అనవే హెచ్చుగనున్న ఈ రేటును పిక్కసారి రెట్టింపుగ హెచ్చించునో, ధర్మాదాయములస్థితి ఎంతదుర్భరముగనుండునో చెప్పనక్కరలేదు. ధర్మాదాయముల బోర్డునకు ఆదాయము చాలనిచో, ప్రభుత్వమువారి రితరశాఖలకు వలె దీనికి గూడ కొంత సొమ్మును ప్రత్యేకించవలెను. అటు లయ్యనాని, ప్రభుత్వ యంత్రపు వ్యయము నంతను ధర్మాదాయములనుండియే రాబట్టుటకు ప్రయత్నించుటయాత్రమును న్యాయము గాదు.

బోర్డు అధ్యక్షుని అధికారముల నధిక మొనర్చుటకు బిల్లునందు గావింపబడిన సూచనలు గూడ, చాల విహాదాస్పదము లని చెప్పక తప్పదు. ఇవి, అధ్యక్షుని సర్వాధికారిగను, ఇతర కమిషనరుల నాతని తాబేదారులుగను జనర్చి, బోర్డుయొక్క స్వరూపమునే పూర్తిగ మార్చివేయుచున్నవి. దీనితో బోర్డునకు స్వతంత్రపద్ధతి పోయి ప్రభుత్వ విభాగమునకు నొకయుద్యోగ శాఖగ మారిపోవును. మత వ్యవహారములకు సంబంధించిన సంస్థలందు అన్యజనుల ప్రభుత్వ ముట్టి తీవ్రమగు మార్పుల దలపెట్టుట కంటె, శాంతి పద్ధతిగు లేర్పడిన పెద్ద సమాజేశ మంశాసనసభలకు నదలివేయుటయుచితము.

## జిటామీరుకు తూర్పుగా తీవ్రపోరాటం

### నికోపోలుకు 20 మైళ్లలో రష్యనుసేనలు

మాస్కో, నవంబరు 22:—

జిటామీరుకు తూర్పుగా జర్మనుసేనలు ఎదురుదాడులను తీవ్రంగా సాగించుచున్నవి. స్టాలిన్‌గ్రాదువద్ద ఎంత మొండిపట్టుదలతో పోరాడినారో అంత మొండిపట్టుదలతో ఇక్కడ పోరాడుచున్నారు. జర్మనులు ఇంకా మందుకు చొచ్చుకొని రావలెనని తీవ్రప్రయత్నం చేస్తున్నారు.

బెరిసీనానదీతీరంమీద జర్మనులకు బలమైన స్థావరములుగా ఉన్న కొన్నిప్రాంతాలను రష్యనులు ఆక్రమించారు. ఆవిధంగా ఆక్రమించినస్థావరములలో గోర్వాలు అనేది ఉంది. ఇది క్లోవినకు దక్షిణంగా 24 మైళ్లదూరంలోఉంది. ఇప్పుడ్డి రష్యనుసేనలు పోలెండు సరిహద్దులకు సుమారు 60 మైళ్లలో ఉన్నాయి.

### నీపరునదిమలుపులో తీవ్రయుద్ధం
### రష్యను విజయం

నీపరునదీవలయంలో క్రివాయి రోగునకు నికోపోలుకు మధ్య యుద్ధరంగం ప్రచండంగాఉంది. రష్యనులు ఇక్కడ బ్రహ్మాండమైన సైన్యంతో అపారమైన ఆయుధబలంతో పోరాడుచున్నారు. నీప్రోపెట్రోవుస్కుకు వైరుతిగా కొన్నిపోరాటములు జరిగినవి. అందుకు ఫలితంగా రష్యనులు తమ స్థావరములను బలపరచుకొన్నారు. క్రిమెంచెస్కుకు దక్షిణంగా బలమైన జర్మను స్థావరములు తొమ్మిదింటిని రష్యను లాక్రమించారు. క్రిమెంచెస్కు జామెంకో రైలు మార్గంమీద 30 మైళ్ల పడమట్ల యుద్ధరంగంలో రష్యనులు 25 మైళ్లు మందుకు పోయినారు. నీపరునదీవలయంలోని ఆగ్నేయ భాగంలో రష్యను సేనలు తమబలం ఎక్కువగా ప్రదర్శిస్తున్నాయి.

### నికోపోలు నవిమాపిస్తున్నారు

జెజాబూషింగు రైలుస్టేషనును రష్యనులు ఆక్రమించారు. ఇది నికోపోలుకు వాయవ్యంగా 30 మైళ్ల దూరంలో ఉంది. కొలది దినముల క్రింపట జీమకోవ్కాటు రష్యనులు చేరుటవల్ల నికోపోలుకు యీశాన్యంగా 25 మైళ్ల దూరంలో రష్యనుసేనలు చేరినట్లయింది. క్రిమెంచెస్క—జ్నామెంకా రైలు మార్గాన్ని ఒకచోట రష్యనులు దాటిరి. ఆ విధంగా దాటిన రష్యనుసేన జ్నామెంకాకు తూర్పుగా 28 మైళ్లదూరంలో ఉంది. మరొక రష్యనుసేన చెర్కాసీ పద్దనున్న జర్మనుసేన యొక్క వెనుక వైపుకు చేరుతోంది.

## చంకింగులోవిమానదాడి
### హెచ్చరిక

### హూపే పరగణాలో
### విమాన యుద్ధం

బొంబాయి, నవంబరు 22:—

నిన్న ఉదయం వైనాలోని హూపే పరగణాలోని ఎన్ని అనే పట్టణంమీదుగ 30 జపాను విమానాలు వచ్చాయి. అక్కడ వైశా విమానాలతో పెద్దయుద్ధం జరుగింది. ఎన్నీకి 9 మైళ్ళలోవున్న చెంగ్పావద్ద ఒక జపానువిమానం పడగొట్టబడెను. బహుశా శత్రువిమానం చూళాసుమారుపడిపోయింది. మరొక రెండు జపాను విమానాలు ధ్వంసమై క్రిందపడి యుండవచ్చును. శత్రువిమానాలు తొందరగా పారిపోతూ కొన్ని బాంబులు వేసినాయి గాని నష్టమత్యల్పము.

ఇదట విమానదాడి జరిగినందున చంకింగులోకూడా నిన్నపుదయం 7-5 గంటలకు విమానదాడి హెచ్చరిక చేసారు.

ఈ ప్రభుత్వ యంత్రపు వ్యయము నంతను ధర్మాదాయములనుండియే రాబట్టుటకు ప్రయత్నించుటయాత్రమును న్యాయము గాదు.

## గనుల హక్కు విక్రయ నిరోధ చట్టం

### భూగర్భ సర్వేకమిటీ సలహాలు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, నవంబరు 23:—

భూగర్భ పరిశోధక సర్వేశాఖకు చెందిన వస్తు పరిశోధనా వస్తువినియోగ కమిటీవారు నిన్న డా॥ అంబేద్కరుగారి అధ్యక్షతను ఢిల్లీలో సమావేశమై ఏకగ్రీవంగా యీ క్రిందివిధంగా తీర్మానించారు.

రాష్ట్రీయప్రభుత్వాలు గనులుత్రవ్వుకొనే హక్కులను ఇతరులకు విక్రయించకుండా నిరోధించేటందుకున్నూ మృణ్మయ ఖనిజపదార్థములను అసంస్కార స్థితిలోనే ఎగుమతి చేయకుండా నిరోధించుటకున్నూ ఇండియాప్రభుత్వమువారొక చట్టము నమలుపరచవలెనని ఈ కమిటీవారు సిఫార్సు చేస్తున్నారు.

కమిటీ సిఫార్సుచేసిన ప్రకారంగా ఒక చట్టము రాబోయే బడ్జెటు సమావేశంలో అసెంబ్లీసభవారు శాసింపబూనుకొనగలరు.

### గిరాకీ అలవెన్సులు

ఢిల్లీ, నవంబరు 23:—

వస్తువులధరలు పెరిగినవి గనుక గిరాకీ అలవెన్సులను ఏరేటుప్రకారంగా ఉద్యోగులకు యివ్వవలెనని విచారణ చేయుటకై ఏర్పడిన గిరాకీ అల్లవెన్సుకమిటీ యీవారం రెండు మార్లు గ్రిగరీగారి అధ్యక్షతను సమావేశమైంది. ఈ కమిటీ 8-12-43 వ తేదీని కలకత్తాలో సమావేశమై కొంత దరియాప్తుచేసి కొందరి సాక్ష్యమును గైకొనును. గిరాకీ అలవెన్సుల విషయంలో సర్వత్ర సమానంగా వర్తించు పద్ధతినిసూచించుటకై యీ కమిటీనియమింపబడింది.

## యుద్ధానంతర ఆర్థిక నిర్మాణం

ఢిల్లీ, నవంబరు 23:—

యుద్ధానంతర పునర్నిర్మాణపు కమిటీకి సంబంధించిన ఆర్థిక శాస్త్రజ్ఞుల సబుకమిటీ మద్రాసులో జరిగిన ఆర్థిక మహాసభ సందర్భంలో సమావేశమైనది. భారతదేశపు యుద్ధానంతర ద్రవ్య చలామణి విధానమును గూర్చి యీ కమిటీ ఆలోచించును.

## పత్రికా సంపాదకత్వంలో విశ్వవిద్యాలయ శిక్షణ

### రామానంద ఛటర్జీపేర కలకత్తాలో అధ్యాపక పీఠం

కలకత్తా, నవంబరు 23:—

కీ॥ శే॥ రామానంద ఛటర్జీగారి గౌరవార్థం వారిపేరిట కలకత్తా విశ్వవిద్యాలయంలో పత్రికాసంపాదకత్వ విషయమున శిక్షణయొసగుటకు అధ్యాపకపీఠం ఏర్పరచాలని భారతీయ పత్రికా రచయితల సంఘం యాజమాన్యమున నిన్న జరిగిన బహిరంగసభలో సూచన గావింపబడెను. పోరాడుకూడా గూర్చి ప్రతిఏడూ శ్రీరామానంద ఛటర్జీగారి స్మారకముగా కొన్ని ఉపన్యాసాలు ఏర్పాటు చేయాలనికూడా సభవారు తీర్మానించిరి.

## బిహారుపత్రికా రచయితల సంఘం

పాట్నా, నవంబరు 22:—

పాట్నా యూనివర్సిటీ సెనేటు సభలకు హాజరయ్యే పత్రికాప్రతినిధులు యిద్దరి పేర్లను ఆ యూనివర్సిటీవారు ముందుగా దెలిపి అప్రచురణలుగల దినపత్రిక యొక్క రెండు ప్రతులనుకూడా పంపవలసిందిగా కోరుతూ పాట్నా యూనివర్సిటీ రిజిస్ట్రారు పత్రికా సంపాదకులకు వ్రాసిన లేఖలోని భాష మర్యాదగా లేదనే కారణమున బీహారు పత్రికా రచయితల సంఘ కార్యవర్గము జానివిషయమై యీవాళ సాయంత్రం అసమ్మతి ప్రకటించి యూనివర్సిటీ అధికారులు క్షమాపణ తెలిపేవరకు యూనివర్సిటీ సభలన్నిటిని బహిష్కరించుటకు తీర్మానించెను.

## బీరూటులో ప్రజోద్రేకం

### ప్రాత్రపైసిడెంటు, మంత్రులు ఇంకా తిరిగిరాలేదు

కైరో, నవంబరు 23:—

బీరూటు నగరానికి విడుదలైన ప్రెసిడెంటున్నూ, మంత్రులున్నూ ఇంకా తిరిగి రాలేదు.

బీరూటుప్రజలు కొందరు ప్రజాప్రతినిధులను జాతీయుల వెంటవచ్చి శాసనపరిషత్తును పోలీసు కార్యాలయమును ఆక్రమించారు. లెబెనాను ప్రెసిడెంటు మున్నూ ప్రధాన మంత్రి వర్గము నున్నూ విడుదల చేయబడెనని వార్త విని ప్రజలు చాలా ఉత్సాహపూరితులైరి. విద్యార్థులు రాత్రి పొద్దుపోయే వరకు వీధులలో తిరుగుచూనే యున్నారు.

## కళింగపట్నం ప్రాంతం తుపానునష్ట వివరాలు

### సర్ విజయానకు ఆహ్వానం

శ్రీకాకుళం, నవంబరు 18:—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసుసంఘం కార్యదర్శి కె. రామేశంశర్మగారు రాష్ట్ర కాంగ్రెసు కార్యసంఘసభ్యులు నేదల చంద్రయ్యనాయుడుగారు తుపానువల్ల నష్టపడిన కళింగపట్నం ప్రాంతములో పర్యటన మొనర్చి నష్టవివరములనుగూర్చి యిట్లు ప్రాయదున్నారు.

గవర్నమెంటువారి ప్రకటనలో కళింగపట్నంప్రాంతములో సముద్రపు ఉప్పెన యనునది గలుగలే దన్నారు. మేము స్వయముగా, కళింగపట్నం, పమరవిల్లి, అంపలాం, నందిగాం, పల్లిపేట, పోలాకి, మెట్టపేట అను గ్రామములు వెళ్లి చూడగా వాని చుట్టుప సముద్రపునీరు పొంగి నిలిచిన స్థలములు కనబడుచున్నవి. అందువలన కళింగపట్నంలో మూడు వీధులలో మూడు పంపులు యిండ్లు కూలినవి. మిగత గ్రామములు కొంచెము దూరముగా నుండుటవలన యిండ్లకు దీరవలన అంతగా నష్టము కలుగలేదు.

### పంటలకునష్టం

గవర్నమెంటువారి ప్రకటనలో పంటనష్టము చాలా స్వల్పమని తేల్చియున్నది. కాని మేము చూచిన యీ గ్రామములలో షుమారు చేయి యకరములు పరిపస్యము పూర్తిగా మునిగిపోయి, రెండు రోజుల తరువాత నీరుతీసిన, చేను, గడ్డి, గింజలు తెల్ల బారి పూర్తిగా నిరుపయోగముగ కనబడుచున్నది. ఇది గాక వంశధారా నదివలన, దంసు లక్ష్మీపురం, సుసరాం, అంబీరుపేట, కిల్లాంకొల్లివలస, మర్రిపుట్టి, పూడివానిపేట అను గ్రామములలో సుమారు చేయి ఎకరములకు పైగా కుల్లి పాడైపోయినట్లు కనబడుచున్నది.

### ఉప్పకరిగిపోయినది

కళింగపట్నంప్రాంతంలో నున్న చాలా ఎత్తు స్థలములలో వున్న ఉప్పు కొఠారులు, తడిసి, కరిగిపోయి సుమారు రు 50,000 లు నష్టము వచ్చినట్లు తెలియుచున్నది తీరనునన్న పరుగుడుతోటలు పూర్తిగా పోయినవి. కొబ్బరితోటలు పోయినవి. ఈ ప్రాంతంలో నీటికాలువలు అనేకచోట్ల పాడైపోవుటవలన నీటి సరుపాయం సరిగా లేదు. ఆ కాలువలు వెంటనే మరమ్మత్తు చేయించకపోతే, మీదటి పంటలు పండించుటకు వీలుండదని ఆప్రాంతపువ్యవసాయదారులనుచున్నారు. సర్కారువారు వెంటనే మరమ్మత్తు ప్రారంభించినయెడల ఆ ప్రాంతపు నిరాధారులైన బీదప్రజలకు కూలి నూలము నకొంత సహాయము నేసినట్లగును. పుట్టిపుట్టియను గ్రామములో ఒకమనిషి, నూరుగోత్రాలు, నూకివలసలో ఒకమనిషి 5 జతిలపోతులు నసిపోయినట్లు తెలిసినది. కూలీలు విశేషించి వాసము చేయుచున్న దీర్ఘాశి, మబగాం, కిల్లాం అను గ్రామములలో వారియిండ్లు మూడువంతులకు పైగా కూలిపోయినవి. వీరిలో చాలామంది కూలివయిండ్లే దిబ్బపైని, పందిళ్లు కట్టుకొని వాసము చేయుచున్నారు. కొందరు దానికి గూడ సరిపాయములేక, ఆకుపేసి చెట్టుకొమ్మలపై చాపలు పరుచుకొని నీడను వాసముచేయుట మేము చూచుట దుర్భర మనిపించినది.

### ధాన్యం తడిసిపోయింది

ఇచ్చట చాలా గ్రామములలో నిలువచేసుకొన్న ధాన్యము లు తడిసి ముద్దయి, మొక్కలు మొలుచుట వలన గాని, మన్నులో కలిసిపోవుట వలన గాని తినవీలులేకున్నవి. శ్రీకాకుళం, నర్సన్నపేట మొదలగు పట్టణములలో బియ్యం డిపో లుండుటవలన యెట్లో ప్రజలకు కొంత సరుపాయము గలుగుచున్నది. గాని యెట్టి దినుచుతి సౌకర్యములు లేకుండుటచే ప్రజలు తిండికి గ్రామములలో పలుపాట్లు పడుచున్న ఈ గ్రామములకు బియ్యం, రాగి సప్లై చేయు డిపోలు ఏర్పాటుచేయవున్న చాలా మంది చావవలసివచ్చును.

అప్పుడే నర్సన్నపేట పట్టణం చుట్టుప్రక్కల కలరా, అటలమ్మ మొదలగు అంటువ్యాధులు వ్యాపించినవి. అంతటనూ వ్యాపించకమునుపే గవర్నమెంటువారును యితర సంఘములవారును తగు ప్రయత్నము చేయుట దగదు.

శ్రీకాకుళం డివిజనల్ పైక్లోన్ రిలీఫ్ కమిటీవారు వివిధ తాలూకాలలో, తుపాను కలిగిన ప్రాంతములలో యిచుమించు అన్ని గ్రామములకు రిలీఫ్ కమిటీలను స్థాపించి, పలుకుబడి గలిగినవారిని కార్యనిర్వాహకులుగా ఏర్పాటుచేసిరి. ఆయా కమిటీల క్రింద నున్న గ్రామములలో యీ గాలివానవల్ల గలిగిన ప్రజ, పశు, ధాన్యము, గృహములు సామాన్యనష్ట వివరములను సేకరించుచున్నారు. ఈవిషయమువంగు ఆయా గ్రామముల కార్డు, కరణములతో వ్రాయించుచున్నారు.

గవర్నమెంటువారితరఫున పత్రికాంశములు యాంటిలాను దాధికులున్నూ ప్రత్యేక వార్తలు, ప్రకటనలు, నిధిసమాన్యచేయు ప్రార్థనమయా డివిజనల్ రిలీఫ్ కమిటీవారు యీచుమించు భారతదేశంలోకి విదేశ, దేశభాషా పత్రికల సంపాదకులకు విజ్ఞప్తులు పంపినారు. ఆంధ్రమహాభాగ్యశీలులు కవి విజయానాదిని యీప్రాంతానికి రావలసినదని ఆహ్వానించినారు.

## ప్రాతూరు హత్యకేసు

### హైకోర్టులో ఉరిశిక్ష రద్దు చేయబడెను

మద్రాసు, నవంబరు 23:—

గుంటూరుజిల్లా ప్రాతూరు హత్యకేసులో ఉరిశిక్షపడిన ప్రాతూరి రాజరత్నం, ఇతర విధాల శిక్షలుపడిన మరి ఆర్గురు ముద్దాయిలు నేరము చేసినదనుటకు ఆధారములేదని న్యా॥ కింగ్, న్యా॥ బక్నిల్లుగారలు తీర్పు చెప్పారు.

### కేసు వివరాలు

గుంటూరుజిల్లా మంగళగిరి తాలూకా ప్రాతూరుగ్రామంలో మూలలకు, మాదిగలకు నిమ్నజాతుల సహకారసంఘం లంకభూములు సాగు సందర్భాన కార్పణ్యము కక్షులువున్నవి. 14-3-1943 తేదీన నిట్టమధ్యాహ్నం ఇళ ప్రాతూరి రాజరత్నం మరి 15 గురు ముద్దాయిలు బల్లెములతోనూ, కండ్రెగొడ్డళ్లలోనూ వచ్చి సంకూరు సుబ్బయ్య అను మూలవాడు నడిపెళో మంచంపై పడుకొని వుండగా పొడిచి చంపిరని ప్రాసిక్యూషను వారి అభియోగము. జిల్లా సెషన్సు జడ్జి మొదటి ముద్దాయి దోషియని ఎంచి ఉరిశిక్ష విధించెను. 2, 3, 4, 5, 15, 16 ముద్దాయిలను మూడేండ్ల మొదలు ఆరునెలల వరకు వివిధ విధముల శిక్షించెను. 6 మొదలు 14 వరకు ముద్దాయిలు నిర్దోషులని విడచిపుచ్చెను.

### హైకోర్టు తీర్పు

జిల్లా సెషన్సుజడ్జి తీర్పుపై ముద్దాయిలు శిక్ష రద్దుకూడా, ప్రాసిక్యూషనువారు శిక్ష హెచ్చింపుకూ హైకోర్టుకు అప్పీళ్లు జేశారు. న్యాయమూర్తులు క్రౌన్ అప్పీలును కొట్టివేస్తూ, ముద్దాయిల అప్పీలుకు అనుమతించారు. ముద్దాయిలు నేరముచేసినారనుటకు తగిన ఋజువులేదని సందేహకారణమున నిర్దోషులుగ విడచిపుచ్చారు.

శ్రీ సి. కె. వెంకట నరసింహన్, పి. బాసిరెడ్డిగారలు ముద్దాయిలతరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రౌన్‌తరఫు వాదించారు.

### ఆంధ్ర విజ్ఞాన సమితి

ఆంధ్ర విజ్ఞాన సమితి సారస్వత శాఖతరఫున 24-11-43 వ తేదీ బుధవారము సాయంకాలము 6 గంటలకు "సారస్వతమానవ జీవితము" అనే విషయముపైన శ్రీ క్రొవ్విడి రామం బి. ఎ. బి. యల్. గారు ఉపన్యసింతురు. శ్రీ డాక్టరు జి. వి. సీతాపతిగారు అధ్యక్షత వహింతురు.

### కర్రెల రేషనింగు

మేయరు డా॥ నియంతుల్లాగారు నేడు గవర్నరుగారిని దర్శించి సిటీ ఇంప్రువుమెంటు ట్రస్టుసరించు, కర్రల రేషనింగు గూర్చి నర్మించిరి.

ఎ. ఆర్. పి. వారు కర్రలరేషనింగునకు అవసరమగు సంఖ్యలను తయారు చేయుచున్నారనియు, వచ్చే నెలలో మదరాసులో కర్రెలరేషనింగు ప్రారంభం కాగలదనియు తెలియుచున్నది.

### కంప, పుల్లల ధరలు

మదరాసులో చవుకు కంపపుల్లలు పెట్టు యొక్క ధరను ప్రభుత్వంవారు నిర్ణయించిరి. కాల్చబడ్డున కుండు 0-9-9 మూరగా 0-10-3 నిర్ణయించిరి. ఆడవికర్ర పేగపుల్లలు (ట్విస్సు) కుండు 0-8-6; 0-9-0 చొప్పున నిర్ణయించిరి.

### ఆంధ్రవాణిజ్యసంఘము

సర్ విజయానగారు ఆంధ్రచేంబరు ఆఫ్ కామర్స్‌లో గౌరవ సభ్యులుగ నుండ నంగీకరించిరి.

## ముగ్గురు విషీఉద్యోగులు గుండ్లకు గురిఅయ్యారు

లండను, నవంబరు 23:—

హాలెసాబీలోని ముగ్గురు విషీఉద్యోగులపై ఆదివారం ఎవరోగుండ్లను ప్రేల్చినారని విషీరేడియో నిన్నరాత్రి అధికారికత్యా ప్రకటించెను.

ఫ్రెంచి మిలిషియా చీఫ్ ఒకరు, ప్రచారోద్యోగి ఒకరు ఇంకొక ఉద్యోగి ఇందున్నారు.

### కలకత్తా రైల్వేలైను

మదరాసునకు అనతిదూరంలో నిన్న చెడిపోయిన రైల్వేలైను మరమ్మతు చేయబడి నేడు కలకత్తామెయిలు సరాసరి మదరాసునకు వచ్చినది.

తావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణము, బస్తీలలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకు వ్రాసుకొనుడు.
The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

చలికాలము-ఆరోగ్యము

"నిక్సాల్" సేవించడానికి శీతకాలమే ప్రశస్తమైనది. దృఢంగా సత్తువకలిగియుండాలనుకుంటే, కేటెలుంచే "నిక్సాల్" సేవించండి. ఇప్పుడు లభించే ఔషధాలన్నింటిలోకి, స్త్రీపురుషులకు "నిక్సాల్" దివ్యమైన బలవర్ధకౌషధము. పురుషులకు వెండిపూతగల గుళికలు, స్త్రీలకు బంగారుపూతగల గుళికలు. వెల: పెద్దప్యాకెట్టు రు. 8/- చిన్నప్యాకెట్టు రు. 3-4-0. పోస్టేజి వేరు.

మీకు అసాధారణపటుత్వం కావాలనుకుంటే "స్పెషల్ నిక్సాల్"ను వాడండి. మొట్టమొదటిరోజునే మీకు మంచి గుణం యిస్తుంది. "స్పెషల్ నిక్సాల్" వివాహం అయినవారికి మాత్రమే, బ్రహ్మచారులకు కాదు. వెల: పెద్దసీసా రు. 50/-, చిన్నసీసా రు. 12-8-0, పోస్టేజి వేరు.

మీ లోకల్ కెమిస్టులవద్ద లభించకపోయినచో దిగువ అడ్రసుకు ఆర్డరు పంపుడు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
NASH & ELLIS,
Prospect Chambers annexe,
Hornby Road, Fort, Bombay.

ఉచితం
నిజమయిన చేతిగడియారం
ఒక అద్భుత పరిశోధన
మాజిక్ ఉంగరం

ఇంద్రజాలశక్తి సహాయంతో యీ ఉంగరం తయారుచేయబడినది. దీని ప్రభావం అద్వితీయం. దానిని ధరించినవారికి అసాధ్యమైన కార్యాలుకూడా సాధ్యం అగును. సుష్టగ్రహాలఆటలు సాగవు. ఎవరినైనా వారి చెప్పుచేతలో నుంచుకోగలరు. ప్రేమ కోర్టువ్యవహారాలలోను, ఉద్యోగములలోను జయంపొంది, అంతులేని ధనం ఆర్జించగలరు. ఇది కేవలం అంగరక్షకుని వంటిది. దీనిని వాడి, ప్రభావరాత్రిలోనే దానిప్రభావాన్ని గమనించండి.

వెలలు రు. 1/15. ప్యాకింగు పోస్టేజీలకు అ. 13 అదనం. మూడు రు. 5/- 12, రు. 18/-లు మాత్రమే.

ప్రమాణపత్రం తీసుకు వెల వాపసు యివ్వబడును.

10 సంవత్సరాలకు గల నిజమైన తేజోగడియారం ఒకటి ఉచితంగా యివ్వబడును. 8(2-111)

EASTERN ARTS ACADEMY (Regd.)
P. Box 233, Lahore.

రెండవ ఆంధ్రవైద్యమహాసభ-గుంటూరు.

వైద్యమహాసభ డాక్టర్ పి. వీరయ్యగారి అధ్యక్షతను, గుంటూరు హిందూకాలేజిలో యీనెల 27, 28 తేదీలయందు జరుగును.

లైట్ సెంట్రల్ కన్‌సైల్ వారు ప్రదర్శనమును తెరచెదరు. దివాన్ బహద్దూరు ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ గారు, మద్రాసు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, సమావేశమును ప్రారంభించెదరు.

ఆంధ్రదేశములోను, యితరత్రానున్నగల డాక్టర్లందరు విచ్చేయ గోరుచున్నాము.

జి. వి. హనుమంతరావు,
ఆనరరీ జనరల్ సెక్రటరీ, ఆహ్వానసంఘము.

పునర